RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | ఆదివారం, జూన్ 21, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 60 | పేజీలు: 8 | వెల : రూ.1



## 27 లక్షల మంది విద్యార్థులకు 'విజయ' పాలు

### పాడి రైతులకు బకాయిలేని చెల్లింపులు: ఉప ముఖ్యమంత్రి భట్టి



## పంట కొనుగోలు నిర్ణయంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెనక్కి తగ్గాలని కేటీఆర్ డిమాండ్

ఆదిలాబాద్ / బోథ్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పంట కొనుగోలు విధానంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్రంగా స్పందించారు. బోథ్ నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ సమావేశంలో మాట్లాడిన ఆయన, రైతుల పంటలు కొనబోమని తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండు వారాల క్రితం "చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం" అని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు మాట మార్చిందని ఆయన ఆరోపించారు. క్యాబినెట్ నిర్ణయంతో పంట కొనుగోళ్లపై పరిమితులు విధించడం రైతులకు నష్టం కలిగిస్తుందని అన్నారు. కేంద్రం నిర్ణయించిన కోటా మేరకే కొనుగోలు చేస్తామని చెప్పడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని కేటీఆర్ పేర్కొన్నారు. రైతులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, హక్కుల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రజల్లోకి ఈ విషయాన్ని తీసుకెళ్లాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి గింజ కొనుగోలు చేశామని, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలతో రైతులకు మద్దతు ఇచ్చామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు ప్రశాంత్ రెడ్డి, జోగు రామన్న, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నీట్ అభ్యర్థులకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు



హైదరాబాద్ : నీట్ (NEET) పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం పునర్నిర్వహిస్తున్న ఈ కీలక పరీక్షలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనలకు, ఒత్తిళ్లకు గురికాకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్ష రాయాలని ఆకాంక్షించారు. వైద్య విద్యలో ప్రవేశానికి ముఖ్యమైన ఈ పరీక్ష కోసం విద్యార్థులు ఎంతోకాలంగా కృషి చేశారని పేర్కొన్న ముఖ్యమంత్రి, తమ శ్రమ, పట్టుదలపై నమ్మకం ఉంచి అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నీట్ పరీక్షకు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో సుమారు 208 పరీక్షా కేంద్రాల్లో దాదాపు 2.95 లక్షల మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్షా నిబంధనలను పాటిస్తూ ప్రశాంతమైన మనసుతో పరీక్ష రాయాలని సూచించారు. విద్యార్థులందరూ తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.



## హైదరాబాద్ లో అంగరంగ వైభవంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



హైద్రాబాద్ జూన్ 20 ; కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ ఫరేడ్ గ్రౌండ్లో 1డే కౌంట్ డౌన్ ఈవేంట్ లో భాగంగా యోగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శూక్ల గారు , భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు హాజరయ్యారు. కేంద్ర బొగ్గు గనుల, శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ లతో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొని ఆసనాలు వేశారు.

**విశేష స్పందన.. తరలివచ్చిన యువత**

ఈ యోగా మహోత్సవానికి నగర నలుమూలల నుండి యువతీ యువకులు, విద్యార్థులు, మహిళలు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వేదిక ప్రాంగణమంతా యోగా సాధకులతో కిక్కిరిసిపోయింది.



వాయిస్ ఆఫ్ ప్రజలు

ఆదివారం, జూన్ 21, 2026

# 16 రకాల ఔషధాల తయారీ, అమ్మకాలు, పంపిణీనిపై కేంద్రం నిషేదం

న్యూ డిల్లి జూన్ 20 : 16 రకాల ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ (ఎఫ్డీసీ) ఔషధాల తయారీ, అమ్మకాలు, పంపిణీని కేంద్రం నిషేధించింది. ఈ ఔషధాలకు శాస్త్రీయపరమైన ఆధారాల్లేవని నిరూపితమైనట్టు పేర్కొంది. ప్రజారోగ్యాన్ని పరిరక్షించడం, ఔషధాల హేతుబద్ధమైన వినియోగాన్ని ప్రోత్సహించడం, శాస్త్రీయంగా ధ్రువీకరించిన ఔషధాలు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడటం కోసమే ఈ చర్య తీసుకున్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

### సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో కీలక నిర్ణయం

ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాలు అంటే రెండు లేదా అంతకంటే ఎక్కువ ఫార్మాస్యూటికల్ పదార్థాలను ఒకే మోతాదులో కలిపి తయారుచేసేవి. ఈ తరహా ఔషధాల వినియోగం, తయారీపై సుప్రీంకోర్టు ఇటీవలే కీలక ఆదేశాలిచ్చింది. దీంతో వివిధ ఔషధాల కలయికలను పరిశీలించి వాటిలో అహేతుకమైనవి, చికిత్సాపరంగా హాని కలిగించే అవకాశం ఉన్నవాటిని గుర్తించడానికి 'డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డు' ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది.



### 16 రకాల ఔషధాలపై నిషేధానికి సిఫార్సు

ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాల పనితీరుపై డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డుకు చెందిన నిపుణుల కమిటీ సమీక్ష జరిపింది. ఆ తర్వాత చికిత్స మెరుగుదలకు ఎలాంటి ప్రయోజనం లేని 16 రకాల ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాలపై నిషేధం విధించాలని కేంద్ర ప్రభుత్వానికి తెలిపింది. ఈ మేరకు యాంటిబయాటిక్స్, టాపికల్, కాస్మోటిక్స్‌కు చెందిన ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్లను కేంద్రం బ్యాన్ విధిస్తూ నిర్ణయం తీసుకుంది.

### కేంద్రం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఏముందంటే?

"16 రకాల ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాల తయారీ, అమ్మకం, సరఫరా, పంపిణీపై దేశవ్యాప్తంగా తక్షణమే నిషేధం అమల్లోకి వస్తుంది. ఈ కాంబినేషన్ డ్రగ్స్ వల్ల రోగం నయం అవుతుందనడానికి ఎలాంటి శాస్త్రీయపరమైన ఆధారాల్లేవు. నిషేధించిన ఔషధాల్లో కొన్ని చర్మ సంబంధిత మందులు, పెయిన్ కిల్లర్స్, కండరాల నొప్పుల మందులు (యాంటిస్పాస్మోడిక్), యాంటీబయాటిక్స్ ఉన్నాయి" అని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

### నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని ఆదేశాలు

1940 నాటి డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్-1940 లోని సెక్షన్ 26ఏ ప్రకారం ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాలపై నిషేధం విధించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఔషధాల హేతుబద్ధమైన వినియోగాన్ని ప్రోత్సహించడానికి, రోగి భద్రతను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో ఈ చర్య ఒక భాగమని వెల్లడించింది.

వివరణాత్మక శాస్త్రీయ సమీక్షల తర్వాత గత కొన్నేళ్లుగా అనేక రకాల అహేతుకమైన ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాలపై నిషేధించినట్లు స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని అన్ని రాష్ట్రాల డ్రగ్ కంట్రోలర్లు, నియంత్రణ అధికారులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఔషధాల తయారీదారులు, దిగుమతిదారులు, పంపిణీదారులు, ఇతర భాగస్వాములకు కూడా చట్టానికి అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది.

### కేంద్రం నిషేధం విధించిన ఎఫ్‌డీసీ ఔషధాలు ఇవే!

అసిటైల్ సాలిసిలిక్ యాసిడ్ విత్ ఎథోహెప్టాజైన్, డిసైక్లోమైన్, పారాసిటమాల్, క్లిడినియం బ్రోమైడ్ వంటి ఔషధాల కలయికపై కేంద్రం నిషేధం విధించింది. అలాగే గ్లిక్లాజైడ్ విత్ క్రోమియం పికోలినేట్, పారాసిటమాల్ కాంబినేషన్‌తో లిగ్నోకైన్ వంటివి ఉన్నాయి. అమోక్సిసిలిన్ విత్ సెర్రాటియోపెప్టిడేస్, సెర్రాటియోపెప్టిడేస్, లాక్టోబాసిల్లస్ స్పోరోజెనస్, సెఫురోక్సిమ్ విత్ సెర్రాటియోపెప్టిడేస్ వంటి అత్యధికంగా వాడే యాంటీబయాటిక్ కాంబినేషన్లపై కూడా నిషేధం పడింది. విటమిన్-ఈ, జోజోబా ఆయిల్, ఆరెంజ్ ఆయిల్, వీట్ జెర్మ్ ఆయిల్, టీ ట్రీ ఆయిల్ వంటివి కలిపి తయారుచేసే పలు డెర్మటోలాజికల్ లోషన్లపై కూడా కేంద్రం నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. అల్లంటోయిన్, డీ-పాంథెనాల్ వంటి పదార్థాల కలయికతో కూడిన అనేక చర్మవ్యాధి, చర్మ సంరక్షణ ఫార్ములేషన్లు కూడా నిషేధం ఎదుర్కొన్న జాబితాలో ఉన్నాయి.




## పంట కొనుగోలు వ్యవహారంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన కేటీఆర్

### ::: పాండురంగ కుటుంబాన్ని పరామర్శ

ఆదిలాబాద్ జిల్లా, సిరికొండ మండలం : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదిలాబాద్ జిల్లాలో జొన్న పంట అమ్ముకోలేక ఆత్మహత్య చేసుకున్న రైతు పాండురంగ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరపున రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కేటీఆర్ మాట్లాడుతూ, రైతు పాండురంగ పండించిన జొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం వల్ల తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం, మార్కెట్‌లో అన్యాయ పరిస్థితులు రైతులను సంక్షోభంలోకి నెట్టుతున్నాయని ఆరోపించారు. రైతులకు కనీస మద్దతు ధర అమలు కావడం లేదని, ప్రైవేట్ మార్కెట్లలో కూడా తక్కువ ధరలకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. రైతు బంధు, రైతు బీమా వంటి పథకాల అమలుపై కూడా ప్రభుత్వ వైఫల్యం ఉందని ఆరోపించారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని పేర్కొంటూ, ఈ ఘటనలు వ్యవసాయ సంక్షోభానికి ప్రతిబింబమని వ్యాఖ్యానించారు. పాండురంగ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఆయన పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని పిలుపునిచ్చిన కేటీఆర్, పంట కొనుగోలు చేయకపోతే నాయకులను ప్రశ్నించాలని సూచించారు. "రైతుల హక్కుల కోసం పోరాటం కొనసాగించాలి" అని ఆయన అన్నారు. రాబోయే రెండేళ్లలో మళ్లీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తమ ప్రభుత్వం వస్తుందని, రైతులకు అండగా నిలుస్తుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జోగు రామన్న, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమం స్థానికంగా రాజకీయ చర్చకు దారి తీసింది.

# దేవాదాయ శాఖలో కొత్త అధ్యాయం - SITA ప్రారంభం, భారీ పదోన్నతులు

హైదరాబాద్, బొగ్గులకుంట: తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖను ఆధునికీకరణ దిశగా ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో రాష్ట్ర దేవాలయ పాలనా సంస్థ (State Institute of Temple Administration -- SITA)ను మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయం (ధార్మిక భవన్)లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ద్వారా దేవాలయ పరిపాలనలో నైపుణ్యాభివృద్ధి, ఆధునిక నిర్వహణ విధానాలు, శిక్షణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయనున్నట్లు మంత్రి తెలిపారు. మంత్రి మాట్లాడుతూ, దేవాలయాల నిర్వహణలో సాంకేతికతను వినియోగిస్తూ పాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. అర్చకులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తే దేవాదాయ శాఖ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.

### పదోన్నతులు, సంక్షేమ చర్యలు

ఇటీవల దేవాదాయ శాఖలో పెద్దఎత్తున పదోన్నతులు, సంక్షేమ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

- 26 మంది ఈవోలకు గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1 ప్రమోషన్లు
- 38 మంది ఉద్యోగులకు గ్రేడ్-3 నుంచి గ్రేడ్-2 ప్రమోషన్లు
- 18 మంది ఉద్యోగులకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు
- 'అర్చక, ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్ట్' ద్వారా ఆర్థిక ప్రయోజనాల పెంపు

ఈ పదోన్నతుల ఉత్తర్వులను మంత్రి కొండా సురేఖ స్వయంగా అందజేశారు.



### SITA లక్ష్యాలు

SITA ద్వారా ఆలయాల నిర్వహణ, భూముల సంరక్షణ, ఆదాయ నిర్వహణ, సిబ్బంది శిక్షణ వంటి అంశాల్లో కొత్త విధానాలు అమలు చేయనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ సంస్థ ద్వారా శిక్షణ పొందిన సిబ్బంది ఆలయ పరిపాలనలో కొత్త ప్రమాణాలను తీసుకురాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, సలహాదారులు, అర్చక సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కొత్త వ్యవస్థతో తెలంగాణ దేవాదాయ శాఖ దేశంలోనే ఆదర్శ శాఖగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.




## వర్షాకాల విపత్తులను ఎదుర్కొనేందుకు హైడ్రా పూర్తి సన్నద్ధం: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, జలవిహార్: రాబోయే వర్షాకాలంలో సంభవించే ప్రకృతి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు హైడ్రా (HYDRA) పూర్తిస్థాయిలో సన్నద్ధమైందని హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జలవిహార్‌లో నిర్వహించిన హైడ్రా మాన్సూన్ రెస్పాన్స్ బృందాల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, వర్షాకాలంలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు హైడ్రా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందించామని తెలిపారు. ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని పేర్కొన్నారు. హైడ్రా ఆధ్వర్యంలో వరద నియంత్రణ కోసం భారీ ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. నగరంలో 51 డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఙ=ఖీ) బృందాలు, 300 మాన్సూన్ రెస్పాన్స్ టీమ్స్, 889 స్టాటిక్ టీమ్స్ సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. అదనంగా 20 క్విక్ రెస్పాన్స్ బైక్ యూనిట్లు, 371 డీ-వాటరింగ్ పంపులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. నగర వ్యాప్తంగా గుర్తించిన 913 నీటి నిల్వ ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 60 ఫ్లైఓవర్లు, 38 అండర్‌పాస్‌లు, 705 చెరువులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని పేర్కొన్నారు. అమీర్‌పేట్, మైత్రీవనం, మధురానగర్, ప్యారడైజ్--పట్నీ--రసూల్‌పురా నాలా మార్గాల్లో చేపట్టిన పూడిక తొలగింపు పనుల వల్ల వరద ముప్పు గణనీయంగా తగ్గిందని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం, హైడ్రా, జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, అగ్నిమాపక, వాతావరణ శాఖలు సమన్వయంతో 24 గంటలు పనిచేస్తున్నాయని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి కాలనీలో రైన్‌వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే హైడ్రా ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.

# 27 లక్షల మంది విద్యార్థులకు 'విజయ' పాలు పాడి రైతులకు బకాయిలేని చెల్లింపులు: ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్, సచివాలయం: రాష్ట్రంలో పాడి పరిశ్రమను బలోపేతం చేస్తూ రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రజాప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పాడి రైతులకు బకాయిలు లేకుండా ఎప్పటికప్పుడు చెల్లింపులు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల జీవనోపాధిని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.



### 27 లక్షల మంది విద్యార్థులకు పాలు సరఫరా

ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న సుమారు 27 లక్షల మంది విద్యార్థులకు విజయ డెయిరీ పాలను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో విజయ డెయిరీ ఆర్థికంగా బలోపేతం అవడంతో పాటు పాడి రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని చెప్పారు.

### పాడి పరిశ్రమపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో పాల ఉత్పత్తి, వినియోగంపై ఖచ్చితమైన గణాంకాలు సేకరించాలని, గ్రామస్థాయిలో పాడి పశువుల లెక్కలు తేల్చాలని అధికారులను ఆదేశించారు. రైతులకు సరైన పాల ధరలు అందేలా స్పష్టమైన విధానం అమలు చేయాలని సూచించారు. పాఠశాలలకు సరఫరా చేసే పాల బిల్లులను సంబంధిత సంక్షేమ శాఖల నుంచే నేరుగా చెల్లించే విధానం రూపొందిస్తే రైతులకు బకాయిల సమస్య ఉండదని తెలిపారు.

### రైతులకు భరోసా

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పాడి పరిశ్రమపై ఆధారపడి ఉందని, సమయానికి చెల్లింపులు జరిగితే రైతుల కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో పాడి పరిశ్రమను లాభసాటిగా మార్చేందుకు ఆధునిక విధానాలు అమలు చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

# ఆర్ఎస్ఎస్ కార్యాలయంపై పెట్రోల్ బాంబు దాడి.. వెనుక పాకిస్థాన్ ఐఎస్ఐ హస్తం!

ఝార్ఖండ్ రాజధాని రాంచీలోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రాంతీయ కార్యాలయంపై జరిగిన పెట్రోల్ బాంబు దాడి ఉదంతం దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేకెత్తిస్తోంది. జూన్ 16-17 మధ్య రాత్రి నివారణ్‌పూర్ ప్రాంతంలోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంపై ఇద్దరు దుండగులు మోటార్ సైకిల్‌పై వచ్చి పెట్రోల్ బాంబులు విసిరారు. ఒక బాంబు భవనంపై పడి స్వల్ప మంటలు చెలరేగగా, మరొకటి ప్రవేశ ద్వారం వద్ద పడిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. దీనిపై తక్షణమే స్పందించిన ఝార్ఖండ్ పోలీసులు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసి సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల్లో ఒకడైన సైఫ్ అన్సారీ పోలీసుల కస్టడీ నుంచి పారిపోవడానికి ప్రయత్నించగా జరిపిన కాల్పుల్లో అతడి కాలికి గాయమైంది. కేసు తీవ్రత దృష్ట్యా దీనిని ఝార్ఖండ్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్)కు బదిలీ చేసి, నిందితులపై 'ఉపా' చట్టం కింద కేసులు నమోదు చేశారు. ఏటీఎస్ జరిపిన ప్రాథమిక విచారణలో ఈ దాడి వెనుక అంతర్జాతీయ ఉగ్రవాద నెట్‌వర్క్ దాగి ఉన్నవిషయం వెలుగులోకి వచ్చింది. నిందితులైన సైఫ్ అన్సారీ, అమన్ అన్సారీ, సాయం సుజాన్‌లు పాకిస్థాన్ ఐఎస్ఐ నిధులతో నడుస్తున్న 'తెహ్రీక్-ఎ-తాలిబాన్ హిందుస్థాన్' అనే ఉగ్రవాద సంస్థతో సంబంధాలు కలిగి ఉన్నట్లు తేలింది. గతంలో దుబాయ్ వెళ్లిన సమయంలో వీరికి పాకిస్థాన్‌కు చెందిన కీలక హ్యాండ్లర్ షాబాజ్ రాణా అలియాస్ భట్టితో పరిచయం ఏర్పడింది. భారతదేశంలో అలజడి సృష్టించేందుకు ఆర్ఎస్ఎస్ కార్యాలయంపై దాడి చేయాలని, అందుకు రుజువుగా వీడియో తీసి పంపాలని భట్టి వీరికి రూ. 1.5 లక్షల సుపారీ ఇచ్చాడు. ఇందులో భాగంగానే బోటిమ్, వాట్సాప్ వంటి ఎన్‌క్రిప్టెడ్ యాప్స్ ద్వారా సంప్రదింపులు జరుపుతూ, అడ్వాన్స్‌గా క్యూఆర్ కోడ్ సాయంతో రూ. 10,000 బ్యాంకు ఖాతాకు బదిలీ చేసినట్లు డిజిటల్ ఆధారాలను ఏటీఎస్ సేకరించింది. అయితే ఈ నెట్‌వర్క్ కేవలం ఝార్ఖండ్‌కే పరిమితం కాలేదని, ఉత్తరప్రదేశ్‌లోని లక్నో కేంద్రంగా పనిచేస్తున్న ఒక పెద్ద స్లీపర్ సెల్‌తో వీరికి సంబంధాలు ఉన్నట్లు తాజా విచారణలో స్పష్టమైంది. ఆర్ఎస్ఎస్ కార్యాలయంపై దాడి ముగిసిన వెంటనే, అంతకంటే పెద్ద వినాశకరమైన ఆపరేషన్ కోసం లక్నో చేరుకోవాలని పాక్ హ్యాండ్లర్ నుంచి వీరికి ఆదేశాలు అందాయి. లక్నోలో ఉన్న మరొక ఉగ్రవాద ఏజెంట్‌ను కలిసి తదుపరి వ్యూహాన్ని అమలు చేయాల్సి ఉంది. దాడి ముగించుకుని కాన్పూర్ మీదుగా లక్నో వెళ్లే



రైలు ఎక్కిన నిందితులను ఝార్ఖండ్‌లోని కోడెర్మా సమీపంలో భద్రతా దళాలు అరెస్ట్ చేశాయి. నిందితుల ఫోన్ల నుంచి లభించిన ఆడియో రికార్డింగుల ఆధారంగా లక్నోలోని వారి నెట్‌వర్క్‌ను పట్టుకోవడానికి కేంద్ర నిఘా సంస్థలు, ఉత్తరప్రదేశ్ ఏటీఎస్ సంయుక్తంగా ముమ్మర దాడులు నిర్వహిస్తున్నాయి.

వాయిస్ టుడే

ఆదివారం, జూన్ 21, 2026

# రైతులను మోసం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి



**రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడం లేదు..**

**కేసీఆర్ పాలనలో రైతుబంధు,**

**మిషన్ కాకతీయ ద్వారా రైతులకు మేలు**

**ప్రస్తుతం రైతుబంధు,బోనస్,**

**రైతు బీమా హామీలు అమలు కావడం లేదు..**

**రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలకే ప్రాధాన్యత**

**రేపు మడికొండలో బీఎల్ఏ లకు శిక్షణ.. హాజరుకానున్న కేటీఆర్**

**వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్**

హనుమకొండ, వాయిస్ టుడే: రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను గోస పెడుతున్నారని వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆరోపించారు. హనుమకొండ జిల్లా భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏ సభ్యుల శిక్షణ తరగతులు,కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ ఈ నెల 22న(రేపు) మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన బీఎల్ఏలు,సభ్యత్వ నమోదు ప్రతినిధులు,సోషల్ మీడియా ప్రతినిధులు కలిపి సుమారు 2,500 మందికి నిర్వహించే ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

**రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుంది..**

కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో కన్నీళ్లు కనిపిస్తున్నాయని..కేసీఆర్ హయాంలో తెలంగాణలో నీళ్లు, నిధులు,నియామకాలతో పాటు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా 42 వేల చెరువుల్లో పూడికతీత చేపట్టగా రైతుబంధు పథకం ద్వారా రూ.75 వేల కోట్లను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో రైతుబంధు నిలిచిపోయిందని రైతు బీమా నిర్వీర్యమైందని,బోనస్ హామీ బోగస్‌గా మారిందని విమర్శించారు. రైతులు పండించిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసిందని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి రియల్ ఎస్టేట్ వ్యాపారాలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదని అన్నారు. తెలంగాణ రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని,గతంలో కేసీఆర్ రైతుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేశారని,రైతును రాజుగా నిలబెట్టిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. జూన్,డిసెంబర్ నెలల్లో రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేస్తూ వ్యవసాయానికి అండగా నిలిచారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బీఎల్ఏ సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**

**మహిళ సంఘాల భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన**



హనుమకొండ,వాయిస్ టుడే: మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.శనివారం ఐనవోలు మండలం ఉడతగూడెంలో మహిళ సంఘాల భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యే కు కోలాటలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళ సంఘం సభ్యులు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి భవన నిర్మాణం చేపట్టనున్నట్లు,మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు సమావేశాలు,శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు సొంత భవనాలు అవసరమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి స్వయం ఉపాధి అవకాశాల పెంపు దిశగా కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జన్నపురెడ్డి దేవికారెడ్డి,జిల్లా వైస్ ప్రెసిడెంట్ బుచ్చిరెడ్డి గారు,గ్రామ శాఖ అధ్యక్షులు రాజిరెడ్డి,సర్పంచ్ మండల ఫోరం అధ్యక్షులు పొలపెల్లి శంకర్ రెడ్డి,మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు భాస్కర్,జిల్లా సీనియర్ నాయకులు రాకేశ్వరెడ్డి,చిరంజీవి,మండల యూత్ ప్రెసిడెంట్ కత్తి సుధీర్,మండల గ్రామ నాయకులు,కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళా సంఘాల బలోపేతానికి మౌలిక వసతుల కల్పన

**మహిళా సంఘాలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి వెన్నుముక**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**కోగిల్వాయి గ్రామంలో వీఓ భవన నిర్మాణ పనులకు శ్రీకారం**

**మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన కలెక్టర్**



హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: గ్రామీణ మహిళా సంఘాల సాధికారత,స్వయం సహాయక సంఘాల కార్యకలాపాల విస్తరణకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తోందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి తెలిపారు. శనివారం హనుమకొండ జిల్లా దామెర మండలం కోగిల్వాయి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) – సెర్ప్ కన్వర్జెన్స్ ఆధ్వర్యంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న విలేజ్ ఆర్గనైజేషన్ (వీఓ) భవనం నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తున్నాయని వాటి కార్యకలాపాల నిర్వహణకు శాశ్వత భవనాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. సంఘాల సమావేశాలు,శిక్షణ కార్యక్రమాలు,ఆర్థిక కార్యకలాపాల నిర్వహణకు ఈ భవనం దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అదే ప్రాంగణంలో కలెక్టర్ మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ నాటిన మొక్కలను సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించాలని గ్రామస్థులకు సూచించారు. తదుపరి కోగిల్వాయి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారి విద్యా పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత,పరిశుభ్రత ప్రమాణాలు,వంటశాల నిర్వహణను తనిఖీ చేశారు. పిల్లలకు పోషకాహారం అందేలా సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అలాగే గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ఆత్మీయంగా మాట్లాడారు. కేంద్రంలో అందిస్తున్న పోషకాహారం,ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు,చిన్నారుల హాజరు,ఆరోగ్య పరిరక్షణ చర్యలను పరిశీలించారు. బాలల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలకమని పేర్కొంటూ సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీను, ఎంపీడీవో కల్పన,తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి,ఏపీఓ అశోక్,శారద,గ్రామ సర్పంచ్ చుక్క వనిత,మహిళా సంఘాల ప్రతినిధులు,అధికారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణానికి అనువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాల గుర్తింపు పై అధికారులతో సమావేశం**

హనుమకొండ,వాయిస్ టుడే: తక్కువ ఆదాయ వర్గం (లో ఇన్ కమ్ గ్రూపు -ఎల్ఐజీ ),మధ్య తరగతి ఆదాయ వర్గం( మిడిల్ ఇన్కమ్ గ్రూప్ - ఎంఐజి ) వారికి ఉపయోగపడే విధంగా ఇళ్ల నిర్మాణానికి జిల్లాలో అనువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎల్ఐజి,ఎంఐజి విధానంలో ఇళ్ల నిర్మాణం చేపట్టనున్న నేపథ్యంలో గృహ నిర్మాణ శాఖ,రెవెన్యూ,మున్సిపల్,కుడా,హౌసింగ్ బోర్డ్ అధికారులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని కాజీపేట,హనుమకొండ మండలాల్లో ప్రభుత్వ స్థలాలు,వాటి విస్తీర్ణం గురించి అధికారులు,తహసిల్దార్లతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ కాజీపేట,హనుమకొండ మండలాల పరిధిలో ప్రభుత్వ భూముల ఎంత విస్తీర్ణంలో ఉన్నాయనే వివరాలను తహసిల్దార్లు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ భూక్య సిద్ధార్థ నాయక్,కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్,కుడా సిపిఓ అజిత్ రెడ్డి,మెప్మా పీడీ రాజేశ్వరరావు,తహసీల్దార్లు రవీందర్ రెడ్డి,రాజు,కిరణ్ కుమార్,భావ్ సింగ్,ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ సర్వేలో బీఎల్ఓలతో కలిసి బీఎల్ఏలు పనిచేయాలి..



**బూత్ స్థాయి బలోపేతంతోనే పార్టీ విజయానికి బాటలు**

**సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలి..**

**54వ డివిజన్‌లో రెండేళ్లలో రూ.14 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టాం**

**54వ డివిజన్ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశంలో ఎమ్మెల్యే నాయిని**

హనుమకొండ,వాయిస్ టుడే: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 54వ డివిజన్‌లో నిర్వహించిన బూత్ లెవెల్ ఏజెంట్ల (బీఎల్ఏ) సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు) మరియు బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతిరోజూ నిర్వహించే ఇంటింటి సర్వేలో బీఎల్ఓలతో కలిసి బీఎల్ఏలు తప్పనిసరిగా పాల్గొనాలని, ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి కొత్త ఓటర్ల నమోదు,చిరునామా మార్పులు,పేరు చేర్పులు,తొలగింపుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బీఎల్ఏలకు గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ..ఈ నెల 22వ తేదీన నిర్వహించనున్న బీఎల్ఏ శిక్షణా సదస్సుకు ప్రతి బూత్ నుంచి బీఎల్ఏలు తప్పనిసరిగా హాజరయ్యేలా పార్టీ నాయకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. బూత్ స్థాయిలో పార్టీ బలోపేతమే ఎన్నికల విజయానికి బలమైన పునాదిగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నాయకులు,కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. 54వ డివిజన్‌లో గత రెండేళ్ల కాలంలో సుమారు రూ.14 కోట్లకు పైగా నిధులను కేటాయించి వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గతంలో డివిజన్ పరిస్థితి ఎలా ఉండేదో,ప్రస్తుతం ఏ స్థాయిలో అభివృద్ధి జరిగిందో ప్రజలకు వివరించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాల గురించి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు,డివిజన్ ఇన్‌చార్జీ,బీఎల్ఏలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా డే

హుజూర్ నగర్, జూన్, 20, (వాయిస్ టుడే ప్రతినిధి)

హుజూర్ నగర్ పట్టణంలో పెరల్ ఇన్ఫినిటీ పాఠశాల నందు అంతర్జాతీయ యోగా డేను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డీసి ప్రకాష్ , ప్రిన్సిపల్ కెఏ ఆజోమి, వైస్ ప్రిన్సిపల్ అజయ్ లు మాట్లాడుతూ యోగా అనేది భారతదేశానికి చెందిన ప్రాచీన సాంప్రదాయం అని, ప్రతి ఒక్కరికి శారీరక, మానసిక , ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని యోగ మెరుగుపరుస్తుందన్నారు.నిత్యం యోగా చేయడం వల్ల శరీరం దృఢంగా ఉండడంతో పాటు మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, విద్యార్థులకు చదువులో ఏకాగ్రత పెరిగి ఒత్తిడి తగ్గి మంచి ఫలితాలను సాధించి సమాజానిర్మాణానికి కృషి చేసి యోగాను జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని, అంతర్జాతీయ యోగా డే యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి లు బాలకృష్ణ, విద్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# నిరుపేదల జీవితాలకు కాంగ్రెస్ పార్టీ ఓ వెలుగు...

**మాజీ మంత్రి,ఏమ్మెల్సీ బస్వారాజు సారయ్య.**

**నిమ్స్ హాస్పటల్లోవైద్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి అందజేత**

వరంగల్ ( వాయిస్ టుడే )జూన్ 20 నగరం లోని గిర్మాజిపేటకు చెందిన పోలేపాక రేణుక నరాల సంబంధించిన వ్యాధితో బాధపడుచు చికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రి వైద్యులను సంప్రదించగా, వైద్యులు ఆమెకు పరీక్షలు నిర్వహించి ఆఫరేషన్ నిమిత్తం ఐదు లక్షల రూపాయల అవసరం అవుతాయని తెలియజేశారు. పేద కుటుంబానికి చెందిన రేణుక వైద్యం కోసం అంత మొత్తాన్ని వెచ్చించే స్తోమత లేకపోవడం వల్ల కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి ని సంప్రదించగా ఆమె అట్టి విషయాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి కార్యాలయానికి ఆర్థిక సహాయం కోసం సిఫారసు చేయగా, ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు స్పందించి, చికిత్స నిమిత్తం అవసరమయ్యే 5 లక్షల రూపాయలకు ఎల్ఓసి జారీ చేయడం జరిగిందని, శనివారం అట్టి ఎల్ఓసిని పోలేపాక రేణుక కుటుంబ సభ్యులకు బస్వరాజు సారయ్య రేణుక కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది, చేసిన సహాయం కీ గాను, వారు సీఎం రేవంత్ రెడ్డి కి, ఎం. ఎల్. సీ. బస్వరాజు సారయ్య కు ఆజన్మంతం రుణపడి ఉంటామని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టీపిసిసి సభ్యులు నల్లగొండ రమేష్, మాజీ కార్పొరేటర్లు బస్వరాజు శిరీష- శ్రీమాన్, తత్తరి లక్ష్మణ్, సోషల్ మీడియా వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంట్ల రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొలుగుడ్డు శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం సీనియర్ నాయకురాలు గిరిగిరి పుష్పక్క, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. బయ్యా సాంబమూర్తి, కట్కూరి అన్వేశ్, 41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సన్నీ, లతో పాటు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

హుజూర్ నగర్, జూన్, 20 (వాయిస్ టుడే ప్రతినిధి) హుజూర్ నగర్ మున్సిపాలిటీలో రాష్ట్ర భారీ నీటిపారుదల ,పౌర సరఫరాల ,శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా, 119 నియోజకవర్గాలలో హుజూర్ నగర్ నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందడుగులో ఉందని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అభివృద్ధిలో మొదటి స్థానంలో హుజర్ నగర్ నియోజకవర్గం ఉండడం ఖాయమని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా హుజూర్ నగర్ పట్టణంలో రామస్వామి గుట్ట దగ్గర దేవాదాయ భూములలో ప్రజల అవసరార్థం 2160 ఇల్లు నిర్మించి పేదలకు పంచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నాయని విద్యార్థుల కోసం నూతనంగా జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాల తరగతుల గదులను ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా రామస్వామి గుట్ట వద్ద, ఐటిఐ కళాశాల ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ప్రజల ఆరోగ్యశ్రీ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయడం కూడా గొప్ప విషయమని, హుజూర్ నగర్ కు మణి దీపంగా ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసి భారీ వాహనాలు పట్టణంలో రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారని రాబోయే రోజుల్లో హుజూర్ నగర్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని వారు అన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరీ సిబ్బందికి లంచ్ బాక్సులు పంపిణీ చేయడం



జరిగింది..ఈ కార్యక్రమంలో , మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి, ,ఎస్సై బలరాంరెడ్డి కౌన్సిలర్లు సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్,పులిచింతల వెంకట్ రెడ్డి,చేన్నగాని సైదులు, వల్లపు దాసు కృష్ణ,ఎడ్ల విజయ్, జక్కుల మల్లయ్య, ధనమ్మ జైలు,సుష్మ మురళి, లలిత శ్రీనివాస్, దొంతి రెడ్డి పద్మ, అట్లూరి మంజుల, ఊహ సతీష్, కోలా ఉదయభాను, దగ్గుపాటి కవిత బాబురావు, ప్రవీణ్ శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఏఈ వినోద్ కుమార్, అధికారులు సిబ్బంది ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు

# యోగాతో ఏకాగ్రత పెంచుకుందాం:

**సాగర్ బీసీ స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం**

**- ప్రిన్సిపల్ రవికుమార్**

నాగార్జునసాగర్ జూన్ 20 వాయిస్ టుడే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సాగర్ బీసీ స్కూల్ ఆవరణలో శనివారం ఘనంగా యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఒత్తిడి, మానసిక అలసటను తగ్గించుకోవడానికి యోగా అత్యంత ఉపయోగకరమని తెలిపారు. "యోగా చేయడం వల్ల మనసుకు ప్రశాంత లభిస్తుంది. దాని ఫలితంగా ఏకాగ్రత పెరిగి, చదువుపై దృష్టి కేంద్రీకరించడం సులభమవుతుంది. చేసే ప్రతి పనిని మరింత శ్రద్ధగా, సమర్థంగా చేయగలం" అని ఆయన వివరించారు. యోగా అనేది



కేవలం వ్యాయామం మాత్రమే కాదని, అది శరీరానికి, మనసుకు, ఆత్మకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇచ్చే జీవన విధానమని ప్రిన్సిపల్ అన్నారు. విద్యార్థులంతా రోజూ కనీసం 15-20 నిమిషాలు యోగా, ప్రాణాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ కల్పన, వెంకటేష్, పీడీలు జ్యోతి, అరుణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హలో ఉప సర్పంచ్ -- చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




సిరిసిల్ల , జూన్ 20 (వాయిస్ టుడే):ఈ నెల 25వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న "హలో ఉప సర్పంచ్ -- చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం ప్రెస్‌క్లబ్‌లో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హలో ఉప సర్పంచ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, ఉప సర్పంచుల ఆత్మగౌరవానికి సంబంధించిన చెక్ పవర్ అంశంపై అనేక కథనాలు వస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించక పోవడం, స్పష్టమైన ప్రకటన చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు.మేము పంచాయతీ రాజ్ 2018 చట్టం ప్రకారం ప్రజల చే ఎన్నికైన ప్రజాప్రతినిధులమని, ఇప్పుడు పదవులను రద్దు చేస్తామనడం న్యాయం కాదన్నారు. ఎన్నికలకు ముందే చట్ట సవరణ చేసి ఉంటే చాలా మంది ఈ ఎన్నికల్లో పోటీ చేసి ఉప సర్పంచులుగా బాధ్యతలు స్వీకరించే వారు కాదని పేర్కొన్నారు.అలాగే ఉప సర్పంచుల హక్కులను పరిరక్షించాలని, శిలాఫలకాలపై సర్పంచ్ పేరుతో పాటు ఉప సర్పంచ్ మరియు సంబంధిత వార్డు సభ్యుని పేరు కూడా నమోదు చేయాలని, తీర్మానాల్లో ఉప సర్పంచుల సంతకాలు తీసుకోవాలని, ప్రత్యేక ఛాంబర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఉప సర్పంచులకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం, వార్డు సభ్యులకు రూ.3,000 గౌరవ వేతనం చెల్లించాలని కోరారు. ఉప సర్పంచుల ఆత్మగౌరవ పరిరక్షణ కోసం చేపట్టిన ఈ ఉద్యమంలో భాగంగా ఈ నెల 25న జరిగే "హలో ఉప సర్పంచ్ -- చలో హైదరాబాద్" కార్యక్రమంలో జిల్లాలోని ప్రతి ఉప సర్పంచ్ పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ పోరాటం ఏ రాజకీయ పార్టీకి లేదా ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాదని, ఉప సర్పంచుల హక్కులు, గౌరవం కోసం చేపడుతున్న ఉద్యమమని స్పష్టం చేశారు. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలకు చెందిన ఉప సర్పంచులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలపాలని కోరారు."మన ఆత్మగౌరవం కోసం జరిగే ఈ పోరాటం లో ప్రతి ఉప సర్పంచ్ భాగస్వామి కావాలి. జూన్ 25న ఇందిరా పార్క్ వద్ద జరిగే హలో ఉప సర్పంచ్ -- చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం." అని ఆయన పిలుపునిచ్చారు.

# తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు

నాగార్జునసాగర్ జూన్ 20 వాయిస్టుడే తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో శనివారం నాడు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, తెలంగాణ టూరిజం చీఫ్ సెక్రటరీ వాణి ప్రసాద్,మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని సోమశిల, కాకతీయ, భద్రాచలం, నాగార్జునసాగర్ లోని విజయ విహార్,బుద్ధ వనంలో పర్యాటకులను ఆహ్లాదపరిచే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.. దీనిలో భాగంగా శనివారం నాగార్జునసాగర్ లోని బుద్ధ వనంలో విజయ విహార్ మేనేజర్ కిరణ్ కుమార్, బుద్ధ వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్రల ఆధ్వర్యంలో హుజూర్నగర్ కు చెందిన మహిళా డప్పు కళాకారులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాగర్ సందర్శనకు వచ్చే పర్యాటకులు తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ లో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు తమను ఎంతో ఆకట్టుకుంటున్నాయని పర్యాటకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు






# నిరంజన్ కు దర్శకుడు బండ్ల గణేష్ పరామర్శ..

**ముందుగానే ప్రకటించిన విధంగా రూ.5లక్షల ఆర్థిక సహాయం**

**దేవుడు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సహాయం..బండ్ల గణేష్ వెల్లడి..**

**సామాజిక కార్యకర్త చిలువేరు శంకర్‌కు గణేష్ అభినందనలు**



హనుమకొండ,వాయిస్ టుడే: జన్యుపరమైన వింత వ్యాధితో బాధపడుతున్న హనుమకొండకు చెందిన పవన్ కళ్యాణ్ అభిమాని,బాలుడు నిరంజన్ కుటుంబానికి ప్రముఖ చిత్ర నిర్మాత బండ్ల గణేష్ అండగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి,జనసేనా అధినేత పవన్ కళ్యాణ్ హనుమకొండ పర్యటన రోజునే తాను అధికారికంగా ప్రకటించిన విధంగానే శనివారం హనుమకొండ హనుమాన్ నగర్ లోని బాలుడి నివాసానికి స్వయంగా వెళ్లిన బండ్ల గణేష్ నిరంజన్ తో మాట్లాడి అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని అనంతరం బాలుడి తల్లిదండ్రులు రాంగోపాల్ చారి,మానసలకు ధైర్యం చెప్పి తమ 'పరమేశ్వర ఆర్ట్స్ ప్రొడక్షన్' తరపున రూ. 5 లక్షల ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు.

**నారా భువనేశ్వరి పుట్టినరోజు సందర్భంగా...**

ఈ సందర్భంగా బండ్ల గణేష్ మీడియాతో మాట్లాడుతూ నారా భువనేశ్వరి పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకుని ఈ రోజు నిరంజన్ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. "నా దేవుడు, దైవసమానులైన పవన్ కళ్యాణ్ పరామర్శ వల్లే నిరంజన్ విషయం నా దృష్టికి వచ్చిందని.. ఆయన భక్తుడిగా,ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే ఈ రోజు ఈ సహాయం చేస్తున్నట్లు ప్రకటించారు. మేమందరం ఈ స్థాయిలో ఉన్నామంటే దానికి పవన్ కళ్యాణ్ దయే కారణం అని తెలిపిన బండ్ల గణేష్ ప్రస్తుతం నా కూతురి పెళ్లి పనుల్లో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ పవన్ కళ్యాణ్ అభిమానిగా ఈ రోజు హనుమకొండకు వచ్చి బాలుడిని కలవాలని నిర్ణయించుకున్నానని,నిరంజన్ త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు బండ్ల గణేష్ తెలియజేశారు. సమస్యను తమలాంటి వాళ్ల దృష్టికి తీసుకవచ్చి నిరంజన్ కుటుంబానికి అండగా నిలుస్తున్న సామాజిక కార్యకర్త చిలువేరు శంకర్ ను బండ్ల గణేష్ ప్రత్యేకంగా అభినందించారు.



# మున్సిపల్ పారిశుధ్య వాహనాల స్థితిగతుల పై; సిరిసిల్ల చైర్‌పర్సన్ పరిశీలన

సిరిసిల్ల,జూన్ 20 )వాయిస్ టుడే); స్థానిక సినారె కళామందిర్ ప్రాంగణం లో మున్సిపల్ పారిశుధ్య నిర్వహణ కు వినియోగిస్తున్న వాహనాల స్థితి గతులను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎండి ఖాదీర్ పాషాతో కలిసి చెత్త సేకరణకు ఉపయోగిస్తున్న ట్రాక్టర్లు, టాటా ఏసీలు తదితర వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, పట్టణ పారిశుధ్య నిర్వహణ లో చెత్త సేకరణ వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని, వాటి నిర్వహణ కూడా అంతే ముఖ్యమని అన్నారు. ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించాలంటే వాహనాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.పరిశీలనలో భాగంగా పనికి రాని స్థితిలో ఉన్న ట్రాక్టర్లు, ఆటోలు మరియు ఇతర వాహనాలకు అవసరమైన మరమ్మత్తుల అంచనా లను వెంటనే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో వాహనాల మరమ్మత్తుల అంశాన్ని పాలకవర్గ దృష్టికి తీసుకెళ్లి, అవసర మైన నిధులు సమకూర్చి వాటిని తిరిగి వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు చేపడతామని తెలిపారు. పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి ఖాదీర్ పాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రడం శ్రీనివాస్, ఏఈ నరసింహస్వామి, ఎస్.కే. ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో కాంగ్రెస్ 'సత్యాగ్రహ దీక్ష' - పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి గండికోట కుమార్.







నాచారం (వాయిస్ టుడే):ఏఐసిసి తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను ఎలక్షన్ కమిషన్ తిరస్కరించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శనివారం గాంధీభవన్‌లో భారీ ఎత్తున 'సత్యాగ్రహ దీక్ష' చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఏకపక్ష వైఖరికి నిరసనగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్ డీసీసీ ప్రెసిడెంట్ దీపక్ జాన్, సికింద్రాబాద్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంచార్జ్ ఆదం సంతోష్ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ డీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు వడ్డే ఓబన్న ఉత్సవ కమిటీ మెంబర్ గండికోట కుమార్ ఈ సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్షాల అభ్యర్థులను లక్ష్యంగా చేసుకుని ప్రజాస్వామ్య విలువులకు విఘాతం కలిగిస్తూ నామినేషన్లను తిరస్కరించడం దుర్మార్గమని మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ తీరుకు వ్యతిరేకంగా తమ నిరసనను శాంతియుత మార్గంలో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# న్యాయవాదుల కృషి అభినందనీయం

## సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్

**హుజూర్ నగర్, జూన్, 20 (వాయిస్ టుడే ప్రతినిధి)**

లోక్ అదాలత్ విజయవంతానికి స్థానిక న్యాయవాదులు చేసిన కృషి, కేసుల రాజీకి వారిచ్చిన సహకారం అభినందనీయమని సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యామసుందర్ కొనియాడారు. శనివారం కోర్టు ప్రాంగణంలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో ఆయన కక్షిదారులు, న్యాయవాదులు, బ్యాంక్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక కుటుంబ వివాద కేసు పరిష్కారమైనట్లయితే ఆ కుటుంబ జీవనశైలి మారడమే కాకుండా దానికి అనుసంధానంగా ఉన్న మరొక 4-5 కేసులు రాజీ అవుతాయని కాబట్టి కుటుంబ వివాదాల కేసులను రాజీ చేసుకునే విధంగా భార్యాభర్తలను ఒప్పించాలని న్యాయవాదులకు ఆయన సూచించారు. అలాగే బ్యాంకులకు చెల్లించవలసిన బకాయిల విషయంలో బ్యాంకు అధికారులు వాయిదా పద్ధతులలో చెల్లించటానికి అనుమతించాలని కోరారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసుల రాజీకి న్యాయవాదులు కృషి చేయాలని కోరారు. ఈ లోక్ అదాలత్ లో 90 క్రిమినల్ కేసులు 05 సివిల్ కేసులు రాజీ అయ్యాయి. కక్షిదారులు వివిధ కేసులలో తమ నేరాలను అంగీకరించడంతో 13,88,050రూపాయలను జరిమానాగా న్యాయమూర్తులు విధించగా కక్షిదారులు అట్టి పైకాన్ని న్యాయస్థానాలకు చెల్లించారు. బ్యాంకులకు చెల్లించవలసిన బకాయిల రూపంలో 18,09,400 రూపాయిలను కక్షిదారులు వివిధ బ్యాంకులకు చెల్లించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నారపరాజు శ్రీనివాసరావు, రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, మీసాల అంజయ్య, నాగేష్ రాథోడ్, షమీన, చనగాని మహేష్, బుడిగె నరేష్, శ్రీను నాయక్, పాలేటి శ్రీనివాసరావు, రామ లక్ష్మారెడ్డి, గొట్టే ప్రశాంత్, కుక్కడపు సైదులు, దాసరి మోహన్, ఆసోజు రామారావు, ఏజిపి సురేష్ కుమార్, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ నగర్‌లో బొడ్రాయి శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్.

రహమత్‌నగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో బొడ్రాయి శంకుస్థాపన మరియు బోనాల కార్యక్రమం లో ప్రత్యేక పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, సంప్రదాయబద్ధంగా టెంకాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సాంప్రదాయ విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, సిహెచ్ ఆనంద్ బస్తి అధ్యక్షుడు.. మరియు భవాని శంకర్.చెన్నాయా.. మూర్తి. లక్ష్మయ్య.. మాసయ్య.. రాయుడు..బస్తి వాసులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# లోక్ అదాలత్ కు భారీ స్పందన

## హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు

హుజూర్ నగర్, జూన్,20, (వాయిస్ టుడే ప్రతినిధి) : లోక్ అదాలత్ కు ప్రజల నుండి భారీ స్పందన వచ్చిందని సిఐ చరమంద రాజు అన్నారు. పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో శనివారం జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ. హుజూర్ నగర్ పోలీస్ సర్కిల్ పరిధిలో ని ఐదు మండలాల పరిధిలో పెండింగ్ లో ఉన్న 280 ఐపీసీ కేసులు, 193 ఈ పెట్టి కేసులు, 150 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు. ప్రజలు చిన్నచిన్న కేసులకు పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవడం ద్వారా సమయం ధనం ఆదా చేసుకోవచ్చు అని అన్నారు. సర్కిల్ పరిధిలోని ఐదు పోలీస్ స్టేషన్లో నుంచి భారీగా ప్రజల వచ్చి వారి కేసులను పరిష్కరించుకున్నారని తెలిపారు. ఇంతటి భారీ స్పందనకు కృషి చేసిన సర్కిల్ పరిధిలోని, ఎస్ఐ లను సిబ్బందిని అభినందించారు. ప్రజలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాల ద్వారా ప్రజలకు వేగవంతమైన న్యాయం లభిస్తుందని తెలిపారు.



# మా..బిఆర్ఎస్ నాయకులనీ టార్గెట్ చేస్తున్నారు.!

రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే అనవసరపు ఆరోపణలు.

అధికారం శాశ్వతం కాదు. ప్రతికారం తప్పకుండా తీర్చుకుంటాం.

సామాన్యలు తమ ప్లాట్లో నిర్మాణం చేస్తే రాజకీయం ఎంటి...?

నిరాదరమైన ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు ఉంటాయి.

బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

వాయిస్ టుడే న్యూస్, జూన్ 20 బోడుప్పల్ : నిరుపేద కుటుంబంలో పుట్టి రెక్కలు ముక్కలు చేసుకోని మా కుటుంబ సభ్యుల మద్దతుతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పోరేషన్ బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల సర్వేనం. 5 ఢ 143. ప్లాట్ నం.125.లో నేను పర్మల వెంకటేష్ నేను నా సొంత ప్లాట్లో అన్ని అనుమతులతో పూర్తిగా 100ఫిట్ల రోడ్డు సెట్ బ్యాక్ తీసుకోని నా ప్లాట్ లో ప్రహరీ గోడ నిర్మాణంచేస్తుంటే కొందరు కావాలని ఈ విషయాన్ని రాజకీయం చేస్తు రాజకీయ పార్టీలను ఇన్వాల్ చేస్తున్నారు. నేను ఈ ప్లాట్ కొనకుముందు మూడు లింకు డాక్మెంట్స్ ఉన్నయి కొందరు కావాలని ఈ ప్లాట్ కాదని కావలని తనపై లేని పోని ఆరోపణలు చేస్తూ శుక్రవారం నాడు కొంతమంది విలేకరులు వాస్తవాలు తెలుకోకుండ ఎటువంటి ఆధారాలు లేకుండా మా ప్లాట్ గురించి తప్పుడు వార్తలు రాసి రాజకీయ పార్టీలకు ఇన్వాల్ చేయడం చాలా బాధాకరం అని తనను తన కుటుంబాన్ని అప్రతిష్టకు గురి చేస్తు తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు మాట్లాడుతూ, చెంగిచెర్లలో బిఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదురుకోలేక కొందరు వ్యక్తులు నిరాదరామైన ఆరోపణలు చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. కొంతమంది పార్టీలను అడుపెట్టుకొని వ్యాపారం చేస్తున్న వ్యక్తులను వదిలి చెంగిచెర్లలో ఎక్కడ ఎ కాలనీలో చూసిన మంచి నీటి సమస్య రోడ్స్, డ్రైనేజి, వంటి ప్రజా సమస్యలపై విలేఖరులు దృష్టి ఉంచాలని చెంగిచెర్లలో బిఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదురుకోలేక ఇలాంటి చీఫ్ రాజకీయాలు చేస్తే రానున్న రోజుల్లో చెంగిచెర్లలో బిఆర్ఎస్ పార్టీ అంటే చూపిస్తాం అని హెచ్చరించారు.

# ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు



హుజూర్ నగర్, జూన్, 20 (వాయిస్ టుడే ప్రతినిధి) రాష్ట్ర భారీ నీటిపారుదల ,పౌర సరఫరాల ,శాఖామాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శనివారం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారపరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ మంత్రి నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నారపరాజు శ్రీనివాసరావు, రమణారెడ్డి, జక్కుల వీరయ్య, కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు బాలకృష్ణ, లతీఫ్, మీసాల అంజయ్య, షమీనా, రామలక్ష్మారెడ్డి, నరేష్, మహేష్, ఏజిపి సురేష్ కుమార్, నాగరాజు నాయక్, పిడమర్తి చంద్రయ్య, ఆసోజు రామారావు తదితరులు. పాల్గొన్నారు

# బాచుపల్లి పరిధిలోని సాయి అనురాగ్ కాలనీలో నిర్వహించిన ఎస్ సి కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించిన కొలన్ హన్మంత్‌రెడ్డి



కుత్బుల్లాపూర్ జూన్ 20(వాయిస్ టుడే ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి పరిధిలోని సాయి అనురాగ్ కాలనీలో నిర్వహించిన ఎస్ సి కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యాలయాలు సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ వీరేందర్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, జనార్ధన్ రావు, శంకర్రావు, కిరణ్, భాష, విక్రం తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డీఎస్పీకి జర్నలిస్టు సంఘాల వినతి.

నల్గొండ జూన్ 20(వాయిస్ టుడే ) అసలు జర్నలిస్టులను నకిలీ జర్నలిస్టులుగా చిత్రీకరించే ప్రయత్నాలపై జర్నలిస్టుల సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజా సమస్యలు, అవినీతి, అక్రమాలపై కథనాలు రాసే విలేకరులను లక్ష్యంగా చేసుకుని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపణ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు జనం సాక్షి దినపత్రిక నల్లగొండ బ్యూరో ప్రతినిధి ఓడపల్లి మధుపై నిరాధార ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ జర్నలిస్టుల విశ్వసనీయతను దెబ్బతీసే కుట్రలను సహించబోమని హెచ్చరించిన జర్నలిస్టులు వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీఎస్పీ శివరాం రెడ్డి కి వినతిపత్రం అందజేశారు మీడియా స్వేచ్ఛను కాపాడాలని, పాత్రికేయుల భద్రతకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి జర్నలిస్టులపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆందోళనకరమన్న సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు పాత్రికేయుల మనోధైర్యాన్ని దెబ్బతీసే చర్యలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు సానుకూలంగా స్పందించిన డీఎస్పీ శివరాం రెడ్డి వెంటనే అసత్య ప్రచారాలు చేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని వన్‌టౌన్ సీఐ ఎమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ సీఐ రాఘవరావు కు ఆదేశాలు... ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు.. గుండగొని జయశంకర్, గాదె రమేష్, మల్లికార్జున్ యాదవ్, యాదగిరి, సలీం, అల్లి మల్లికార్జున్, దండంపల్లి రవి, వెంకట మధు, కుషాల్, శంకర్, హరి, సుధాకర్, ఎండీ కలీమ్ ఖాన్, నవీన్, సైదులు, శివ, సూర్య, సాగర్ తదితరులు హాజరయ్యారు

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ.....



నాగారం, జూన్ 20:-(వాయిస్ టుడే) నాగారం డివిజన్ పరిధిలోని శిల్ప నగర్ కి చెందినటువంటి బాలరాజు గౌడ్ కు సీఎం రిలీఫ్ ఫండ్ 2 లక్షల రూపాయలను నాగారం మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కౌకుట్ల చంద్ర రెడ్డి శనివారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బీజ్జ శ్రీనివాస్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట, ఆలేరు పట్టణాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తదితర ప్రజాప్రతినిధులు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం, ఆలేరు పట్టణంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ధనసరి సీతక్క, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ వేముల వీరేశం , తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్పర్సన్ శ్రీమతి బండ్రు శోభారాణి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముందుగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ప్రజాప్రతినిధులకు ఆలయ అర్చకులు, అధికారులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక ఆశీర్వాదాలు పొందారు.దర్శనం అనంతరం ఆలయ అధికారులు లడ్డు ప్రసాదం, తీర్థప్రసాదం అందజేసి వేదాశీర్వచనం చేశారు.

తదుపరి యాదగిరిగుట్టలో లబ్ధిదారురాలు శ్రీమతి వడిగల లావణ్య గారి నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పేదల సొంతింటి





కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

అనంతరం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మించిన పాఠశాల తరగతి గదులను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి మహిళా సంఘాలు అందిస్తున్న సహకారం అభినందనీయమని, విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తు మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. తదనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తాయి: బండి రమేష్

## బబ్బుగూడ ప్రభుత్వ పాఠశాల టెన్త్ టాపర్లకు ఘన సన్మానం

కూకట్ పల్లి : జూన్ 20(వాయిస్ టుడే) విద్యారంగ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యాశాఖకు రూ.30 వేల కోట్ల నిధులు కేటాయించడం ఇందుకు నిదర్శనమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. బాలానగర్ మండల పరిధిలోని బబ్బుగూడ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు రేణుక, స్ఫూర్తి, విఘ్నేష్‌లను అభినందిస్తూ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, సమాజంలో గుర్తింపు, గౌరవం, ఉన్నత స్థానం విద్య ద్వారానే సాధ్యమవుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు విజయమే లక్ష్యంగా కృషి చేస్తూ పోటీతత్వంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలు, సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్



కమిటీ ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర, డివిజన్ అధ్యక్షుడు సతీష్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, రవి గౌడ్, నరసింహులు, రాజేష్, గోపాల్ చౌదరి, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి ఇబ్బందిగా ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్..

## ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ప్రియాంక కక్కర్..




నాచారం (వాయిస్ టుడే): ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు పేరుతో జరుగుతున్న భూసేకరణ వల్ల స్థానిక రైతాంగం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటుందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ప్రియాంక కక్కర్ అన్నారు. శనివారం సాయంత్రం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర కన్వీనర్ హేమా సుదర్శన్ జిల్లోజు అధ్యక్షతన జన చైతన్య సభ జరిగింది. ఈ సభలో ప్రియాంక మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరుతో రైతుల నోట్లో మట్టి కొడుతుందని విమర్శించారు. రైతు సమస్యల పరిష్కారం కోసం చట్టపరమైన అధికారాలతో రైతు కమిషన్ ఏర్పాటు చేయాలని, పకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రైతు రుణమాఫీ సంపూర్ణంగా జరగలేదని వెంటనే రుణమాఫీ చేసి, రైతు ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయాలని కోరారు. అలానే నాణ్యమైన విద్య వైద్యం ప్రతి ఒక్కరికి అందాలని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దిడ్డి సుధాకర్, బుర్ర రాము గౌడ్, అన్సారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీనగర్‌లో ఘనంగా బొడ్డు రాయి పండుగ

రహేమత్‌నగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీనగర్‌లో బొడ్డు రాయి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ స్టేట్ మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు, సికింద్రాబాద్ డిస్ట్రిక్ట్ డీసీసీ జనరల్ సెక్రటరీ లవ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్.లవ కుమార్ స్థానిక ప్రజలకు బొడ్డు రాయి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మన సంప్రదాయాలు, ఆచారాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించే ఇటువంటి పండుగలను అందరూ కలిసి ఘనంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు సిహెచ్ ఆనంద్ కుమార్, చిన్నయ్య, మూర్తి, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు హాజరై బొడ్డు రాయి పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.



## అంబర్‌పేట గోల్నాక అన్నపూర్ణా నగర్‌లో
# ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం.



హైదరాబాద్ ; జూన్ 20;( వాయిస్ టూ డే) అంబర్పేట్ గోల్నాక అన్నపూర్ణనగర్‌లో విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. సాయిబాబా మందిరంలో శివలింగం, నంది, ఆంజనేయస్వామి, నవగ్రహా విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవంలో గౌరవ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భక్తులకు సేవలందించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్ రెడ్డి, ఎట్టయ్య, నాగరాజు గౌడ్ సుధాకర్ చారి,నరేందర్ ముదిరాజ్, కృష్ణ రామస్వామి, శ్రీనివాసరెడ్డి, శ్యామ్ ముదిరాజ్, నరేష్,కృష్ణ ,చిన్న యాదగిరి, నర్సింగ్ రాజ్ ,కొలిపాక నరసింహ, సాయి ముదిరాజ్,చరణ్ తేజ గౌడ్, యశ్వంత్ గౌడ్, శంకర్, ప్రసాద్ గౌడ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు




# ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలి : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

కుత్బుల్లాపూర్ జూన్ 20(వాయిస్ టుడే ) 125 – గాజుల రామారం డివిజన్ మల్లారెడ్డి నగర్ లో బిఆర్ఎస్ నాయకులు కస్తూరి బాల్ రాజ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుగగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిధిగా హాజరై నేడు పుట్టినరోజు జరుకుంటున్న సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్ తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పేద మహిళలు, మహిళా కార్మికురాల్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు హెల్త్ కార్డులు పంపిణీ....



నాగారం, జూన్ 20:-(వాయిస్ టుడే) కెఎస్ఎస్ చారిటబుల్ హెల్త్ కేర్ సెంటర్ - హెల్త్ కార్డ్ పంపిణీ కార్యక్రమం శనివారం కాప్రా డివిజన్ పరిధిలోని బజాలా కాలనీలో జరిగింది 100 నిరుపేద కుటుంబాలకు కెఎస్ఎస్ చారిటబుల్ హెల్త్ కేర్ సెంటర్ హెల్త్ కార్డులను కెఎస్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నయీమ్ సహకారంతో గోగికర్ శివకుమార్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.ఈ హెల్త్ కార్డుల ద్వారా కొన్ని గుర్తింపు పొందిన హాస్పిటల్స్‌లో వైద్య సేవలపై 50% వరకు ప్రత్యేక రాయితీ (డిస్కౌంట్) పొందే అవకాశం ఉంటుందని, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఈ కార్డులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యమే మా ప్రాధాన్యం కాప్రా డివిజన్‌లో ప్రతి పేద కుటుంబానికి ఆరోగ్య భరోసా అందించడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు.

# శ్రీరాం నగర్ కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజ్ పనుల ప్రారంభం....

నాగారం, జూన్ 20:-(వాయిస్ టుడే) నాగారం డివిజన్ పరిధిలోని శ్రీరాం నగర్ కాలనీ వాసుల పిలుపు మేరకు కాలనీలోని రోడ్డు నంబర్-13లో రూ.17లక్షల 70 వేల వ్యయంతో సీసీ రోడ్డు మరియు డ్రైనేజ్ నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి, హరి బాబు, సుమిత్ర సురేష్, కందాడి శ్రీనివాస్ రెడ్డి, భద్రు నాయక్, కాలనీ అధ్యక్షులు రాఘవేంద్ర రావు, ఆశిష్, శ్రీకాంత్, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాలనీలో ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న ఈ అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులు మరియు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# చండీశ్వరనగర్ కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి....

నాగారం, జూన్ 20:-(వాయిస్ టుడే) నాగారం డివిజన్ పరిధిలోని శ్రీరామనగర్ కాలనీ మరియు చండీశ్వర నగర్ కాలనీలలో ఉన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ వాసులు ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డికి శనివారం ఆమె కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ప్రజల సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పంగహరి బాబు, రాంపల్లి మాజీ ఉపసర్పంచ్ పరిగే మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, మాజీ వార్డ్ సభ్యులు చిరశేఖర్, చండీశ్వర్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఆశిష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కాలనీ వాసులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి ఆమ్ ఆద్మీ పార్టీ పోరాటం...

## తెలంగాణ లో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఢిల్లీ నమూనావే

## తెలంగాణలో ఆమ్ ఆద్మీ ని గెలిపిస్తే విద్య, వైద్యం ఫ్రీగా అందిస్తాం

## రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ ఇంచార్జ్ ప్రియాంక కక్కర్



సికింద్రాబాద్, జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): ఏ రాజకీయ నేపథ్యం లేకుండానే, సామాన్య ప్రజల సమస్యల కోసం పోరాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ ఏర్పాటైందని, ఢిల్లీలో ప్రజలకు తాగునీరు, విద్య, వైద్యం వంటి ప్రాథమిక సౌకర్యాలు అందించడంలో ఆ పార్టీ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ ఇంచార్జ్ ప్రియాంక కక్కర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి హేమ సుదర్శన్ జిల్లోజుల ఆధ్వర్యంలో జనత చైతన్య సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ ప్రియాంక కక్కర్, దిడ్డి సుధాకర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రియాంక కక్కర్ మాట్లాడుతూ.. ఢిల్లీలో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వాలపై పోరాడారని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఉచిత నీటి వంటి సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించారని తెలిపారు. తెలంగాణలో ప్రస్తుతం అమలవుతున్న కొన్ని సంక్షేమ కార్యక్రమాలు కూడా ఢిల్లీ నమూనాను అనుసరించి అమలవుతున్నాయని ఆరోపించారు. ప్రజలు చెల్లించే పన్నుల ద్వారా వచ్చే నిధులతో అమలవుతున్న పథకాలను వ్యక్తిగత ఘనతగా ప్రచారం చేసుకోవడం సరికాదని విమర్శించారు. అలాగే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో లేవని పేర్కొన్నారు. బాటసింగారం ప్రాంతాల్లో ఆసుపత్రులు, విద్యా సదుపాయాలు తగిన స్థాయిలో లేవని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో కూడా మౌలిక సదుపాయాల కొరత ఉందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనను "బుల్డోజర్ రాజ్"గా అభివర్ణించిన వారు, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా పాలన సాగుతోందని విమర్శించారు. అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఆమ్ ఆద్మీ పార్టీకి అవకాశం ఇస్తే నాణ్యమైన విద్య, వైద్యం, ఉచిత నీరు, ఉచిత విద్యుత్ వంటి సేవలను ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చారు. సభకు హాజరైన ప్రజల్ని వారు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారం కోసం పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు బుర్ర రామ గౌడ్, అన్సారి, మహమ్మద్ సోహెల్, సయ్యద్ హైదర్, జావేద్, షరీఫ్, రాజు లతోపాటుగా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాన్సులేట్ రోడ్డుకు ట్రంప్ పేరు ఉపసంహరించుకోవాలి...

## నిరసన కార్యక్రమాలకు లెఫ్ట్ పార్టీల పిలుపు...

సికింద్రాబాద్, జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని అమెరికన్ కాన్సులేట్ వద్ద ఒక ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ పేరుతో "డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ"గా పెట్టాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయంపట్ల లెఫ్ట్ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసాయి. సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాల సంపదను కొల్లగొట్టడానికి నేడు అమెరికా ప్రజల మీద యుద్ధాలను రుద్దుతున్నదనీ, ప్రపంచ ప్రజల రక్త మాంసాలను పీల్చి పిప్పి చేస్తున్నదనీ, మనదేశం మీద ట్రంప్ ఆంక్షలు దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశాయన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ సహకారం తోడవటంతో దేశం నష్టపోతుందన్నారు. రహదారికి "డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ"గా పేరు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ 22వ తేదీన బషీర్‌బాగ్‌లోని బాబూజగ్జీవన్‌రాం విగ్రహం నుండి ట్యాంక్‌బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే నిరసన ప్రదర్శనలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని లెఫ్ట్ పార్టీలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

## మా దేశం గురించి మాట్లాడొద్దు.. పాకిస్థాన్‌కు భారత్ స్ట్రాంగ్ వార్నింగ్

భారత్‌లోని ముస్లిం ప్రార్థనా స్థలాలకు ముప్పు పొంచి ఉందంటూ పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ చేసిన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు జర్దారీకి లేదని స్పష్టం చేసింది. ఆయన వ్యాఖ్యలు అసంబద్ధమైనవని, అనవసరమైనవని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ కొట్టిపారేశారు. వారణాసిలోని కాశీ రైల్వే స్టేషన్ సమీపంలో గల గంజ్ షహీదా మసీదుకు భారత రైల్వే శాఖ జారీ చేసిన నోటీసులను ఉద్దేశించి జర్దారీ ఈ వ్యాఖ్యలు చేశారు. దీనిపై గురువారం రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ.. పాక్ అధ్యక్షుడి ప్రకటనను భారత్ నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తోందని, భారత అంతర్గత విషయాలపై మాట్లాడే అర్హత ఆయనకు ఏమాత్రం లేదని తేల్చిచెప్పారు.




## సెయింట్ ఫ్రాన్సిస్ గర్ల్స్ హైస్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు...

సికింద్రాబాద్, జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్‌లోని సెయింట్ ఫ్రాన్సిస్ గర్ల్స్ హైస్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు రెవరెండ్ సిస్టర్ గ్రేసీ మెండోంకా, ఏఎన్ఓ ఐ/ఓ ఎ. క్రిస్టినా నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం డెకాథ్లాన్ ఎర్రమంజిల్ బృందానికి చెందిన జయ సూర్య, పాఠశాల పూర్వ విద్యార్థిని శృతి నేతృత్వంలో యోగా శిక్షకులు వివిధ యోగాసనాలను ప్రదర్శించి వాటి ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు, 400 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. వారికి సర్టిఫికెట్లు, డెకాథ్లాన్ షాపింగ్ డిస్కౌంట్ కూపన్లు, అల్పాహారం అందజేశారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతో అవసరమని నిర్వాహకురాలు ప్రసన్న పేర్కొన్నారు. ఫిట్‌నెస్, మానసిక ప్రశాంతత, ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఫ్రాన్సిస్ గర్ల్స్ హై స్కూల్ ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థినిలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యోగతో ఆరోగ్యమే మహాభాగ్యం...



## అమూల్యమైన ఆధ్యాత్మిక ఆరోగ్య సంపద యోగా: డాక్టర్. శ్రీరామ్ వెంకటేష్...



సికింద్రాబాద్,జూన్20 (వాయిస్ టుడే ప్రతినిధి): అమూల్యమైన ఆధ్యాత్మిక ఆరోగ్య సంపద యోగా అని బీజేపీ నాయకుడు, సామాజిక సేవకుడు డాక్టర్. శ్రీరామ్ వెంకటేష్ పేర్కొన్నారు.యోగా తోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్య పడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర మంత్రి జీ.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 24 గంటల కౌంట్ డౌన్ యోగా కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని డాక్టర్ శ్రీరామ్ వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన ఆధ్యాత్మిక,ఆరోగ్య సంపద యోగా అని పేర్కొన్నారు. యోగ సాధన ద్వారా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పొందవచ్చని, ప్రతి వ్యక్తి తన దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి వల్ల యోగ నేడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి ఆరోగ్య మార్గదర్శకంగా మారిందని అన్నారు. ఒక భూమి--ఒక ఆరోగ్యం అనే సందేశంతో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం భారతీయ సంస్కృతి,సంప్రదాయాలకు అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకువచ్చిందని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి పౌరుడు యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన తెలంగాణ -- ఆరోగ్యవంతమైన భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని డాక్టర్ శ్రీరామ్ వెంకటేష్ పిలుపునిచ్చారు. "ప్రతి ఇంట్లో యోగా -- ప్రతి వ్యక్తికి ఆరోగ్యం -- ప్రతి కుటుంబానికి ఆనందం" అనే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు,బీజేపీ జాతీయ నాయకుడు డాక్టర్ కే.లక్ష్మణ్,మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్, తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తదితరులు పాల్గొని యోగ ప్రాముఖ్యతను వివరించారు.



## మూసాపేటలో ఘనంగా అంతర్జాతీయ యోగా




కూకట్ పల్లి : జూన్ 20(వాయిస్ టుడే) యోగాతో అనేక దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను నియంత్రించుకోవచ్చని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగా చేయడం అలవాటు చేసుకోవాలని యోగా గురువు నరేంద్ర బంధుజీ అన్నారు. శనివారం ఓం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులతో కలిసి మూసాపేట మున్సిపల్ కార్యాలయం నుంచి భరత్‌నగర్ కాలనీలోని పోచమ్మ గ్రౌండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యోగా గురువు నరేంద్ర బంధుజీ ర్యాలీని ప్రారంభించి, విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో వివిధ యోగాసనాలు చేయించి వాటి ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిరోజూ సూర్య నమస్కారాలు, ప్రాణాయామం చేయడం ద్వారా శరీరంలోని ప్రతి అవయవానికి, కణాలకు తగిన ఆక్సిజన్ అందడంతో పాటు రక్తప్రసరణ మెరుగుపడుతుందని తెలిపారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పి. బాబురావు, తూము శ్రావణ్ కుమార్, నాయకులు జిల్లా గోపాల్, కర్క పెంటయ్య, భిక్షపతి నేత, పంచశీల శ్రీనివాస్, తూము శైలేష్, చున్ను పాషా, తుకారం, బ్యాంక్ మల్లేశ్, విష్ణు ముదిరాజ్, పవన్ కుమార్ రెడ్డి, హరిత, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, విద్యార్థులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# మంచి ఆహారం, వ్యాయామం ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం...

## గాంధీ ఆసుపత్రి వైద్యులు...

## పోలీసు సిబ్బందికి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం..



సికింద్రాబాద్, జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): మంచి ఆహారం తీసుకోవడం, రోజూ కొంతసేపు వ్యాయామం చేయడం ఎంతో ముఖ్యమని గాంధీ ఆసుపత్రి వైద్యులు గాంధీ ఆసుపత్రి డాక్టర్ జె. తిరుపతి రావు, వెల్‌నెస్ సెంటర్‌కు చెందిన పురుషోత్తం లు సూచించారు. ఈ మేరకు శనివారం వారాసిగూడ లోని చిలకలగూడ డివిజన్ కార్యాలయంలో చిలకలగూడ డివిజన్ కు చెందిన సుమారు 70 మంది అధికారులు, పోలీసు సిబ్బంది కి ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాంధీ ఆసుపత్రి డాక్టర్ జె. తిరుపతి రావు, వెల్‌నెస్ సెంటర్‌కు చెందిన పురుషోత్తం ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సరిపడా నిద్రపోవడం, ధ్యానం చేయడం, ఒత్తిడిని తగ్గించుకోవడం వంటి అలవాట్లు ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో వివరించారు. సిబ్బందికి ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో సులభంగా అర్థమయ్యేలా పలు సూచనలు చేశారు. పోలీసు ఉద్యోగంలో ఉండే ఒత్తిడిని ఎదుర్కొంటూనే శారీరకంగా, మానసికంగా ఫిట్‌గా ఉండాలని సూచించారు. రోజూ కొద్దిసేపు యోగా, వ్యాయామం లేదా ధ్యానానికి సమయం కేటాయిస్తే చాలా ఆరోగ్య సమస్యలను దూరం పెట్టవచ్చని చెప్పారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యంగా ఉంటే ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది నిపుణుల సూచనలను ఆసక్తిగా విని తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడానికి, మంచి జీవనశైలిని అలవర్చుకోవడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడిందని వారు తెలిపారు.

# కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట స్థావరంపై దాడి ఆరుగురు అరెస్ట్

నాగారం, జూన్ 20:-(వాయిస్ టుడే) మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా, కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని కుందన్‌పల్లి గ్రామ శివారులో ఓఆర్ఆర్ సమీపంలోని ఒక దొండతోటలో ప్రభుత్వం నిషేధించిన మూడు ముక్కలాట (పేకాట) నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు కీసర పోలీస్ శనివారం 20వ తేదీ మధ్యాహ్నం సమయంలో ఆకస్మిక దాడి నిర్వహించారు. పోలీసు బృందం సంఘటనా స్థలానికి చేరుకోగా కొందరు వ్యక్తులు డబ్బులు పెట్టి మూడు ముక్కలాట ఆడుతూ కనిపించారు. పోలీసులను గమనించిన వెంటనే వారు పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి మొత్తం రూ.19,320ల నగదు, 6 సెల్‌ఫోన్లు మరియు 2 సెట్ల ప్లేయింగ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు అయిన వారిలో నడింపల్లి రామకృష్ణ (57), లక్ష్మీనగర్ కాలనీ, బండ్లగూడ. ముదునూరి కృష్ణంరాజు (42), దత్తాత్రేయ నగర్, ఘట్‌కేసర్. నడింపల్లి సూర్యనారాయణ (40), రామలింగేశ్వర కాలనీ, కీసర. చిలుగూరి రామరాజు (59), హెచ్ఎంటీ స్వర్ణపురి నగర్, మియాపూర్. గుంటూరి రాధాకృష్ణరాజు (55), రామలింగేశ్వర కాలనీ, కీసర. ఇందుకూరి శ్రీహరి (55), కరీంగూడలు ఉన్నారు. పోలీసుల విచారణలో నిందితులు తాము డబ్బులు పెట్టి ప్రభుత్వం నిషేధించిన పేకాట ఆడుతున్నట్లు అంగీకరించారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కీసర పోలీసులు తెలిపారు. ప్రజలకు విజ్ఞప్తి: ప్రభుత్వం నిషేధించిన జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఇటువంటి కార్యకలాపాలపై సమాచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కీసర సిఐ అర్కపల్లి ఆంజనేయులు కోరారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి...

### ఏసీపీ శశాంక్ రెడ్డి...



సికింద్రాబాద్, జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిలకలగూడ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి సూచించారు. ఈ మేరకు శనివారం వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన సైబర్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే సందేశాలు, లింకులు, వీడియో కాల్స్‌కు స్పందించకూడదని, వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు పంపరాదని తెలిపారు. వ్యక్తిగత, బ్యాంకింగ్ సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని హెచ్చరించారు. డబ్బులు పంపే ముందు అవతలి వ్యక్తి వివరాలను పూర్తిగా నిర్ధారించుకోవాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే గోల్డెన్ అవర్ లో 1930 హెల్ప్‌లైన్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి సంబంధిత పోలీస్ స్టేషన్‌కు పంపిస్తారని చెప్పారు. దీంతో కేసు నమోదు చేసి, మోసపోయిన డబ్బులను కోర్టు నిబంధనల మేరకు తిరిగి పొందే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండటంతో పాటు ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారాసిగూడ ఎస్‌హెచ్‌వో రాజేందర్ గౌడ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రియుడు మోజులో పడి కన్నకొడుకు చంపిన తల్లి...



నాగారం, జూన్ 20:-(వాయిస్ టుడే) కీసర పోలీస్ స్టేషన్ పరిధి లోని చీర్యాలలో ప్రియుడి మోజులో పడి కన్నకొడుకుని హతమార్చిన తల్లి .. 20 రోజుల క్రితం జరిగిన సంఘటన ఇది. చీర్యాలలో నివాసం ఉంటున్న భార్యాభర్తలు ప్రియుడు మోజులో పడి కొడుకును చంపేసి అనారోగ్యంతో చనిపోయిందని కుటుంబ సభ్యులను నమ్మించి సొంతూరైె నా జగదేవపూర్ లో కుటుంబ సభ్యులతో అంత్యక్రియలు నిర్వహించారు. భర్తకు అనుమానం వచ్చి కీసర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు . కేసు నమోదు చేసుకొని పోలీసులు ప్రియుడు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చిన్న పిల్లాడి మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టమ్ చేసారు. ప్రియుడు కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# భారీ వర్షం.. హైడ్రా టీం సహాయక చర్యలు!






ప్రత్యేక చొరవ తీసుకున్న కొత్త చందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్.

వాయిస్ టుడే న్యూస్, జూన్ 20 బోడుప్పల్ : బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల ఎంఎల్ఆర్ అక్షయ కాలనీ లో భారీ వర్షాల నేపథ్యంలో వరద నీరు వచ్చి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకొని హైడ్రా ఎమర్జెన్సీ టీం నీ సంప్రదించి సహాయక చర్యలు తీసుకోవాలని అన్నారు. తక్షణమే స్పందించి వచ్చిన హైడ్రా టీం రోడ్డుపై నిలిచిన నిలువ నీటిని క్లియర్ చేసి డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా మరియు రోడ్డుపై విరిగిన చెట్ల కొమ్మలు తొలగించి హైడ్రా టీం ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వారికి కాలనీవాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# "సేవ్ డెమోక్రసీ" సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్




హైదరాబాద్, గాంధీభవన్:లి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ గాంధీభవన్‌లో నిర్వహించిన "సేవ్ డెమోక్రసీ" సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ వ్యవస్థలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో ప్రజలచే ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలను ప్రలోభాలు, ఒత్తిళ్ల ద్వారా ఇతర పార్టీల్లోకి తీసుకువెళ్లే చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. అలాగే మధ్యప్రదేశ్‌లో మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ఘటన ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రశ్నలు లేవనెత్తుతోందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, రాజ్యాంగబద్ధంగా జరగాలని, ప్రతి అభ్యర్థికి సమాన అవకాశాలు కల్పించడం ఎన్నికల సంఘం బాధ్యత అని అన్నారు. దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "సేవ్ డెమోక్రసీ" ఉద్యమానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలు పార్టీ బలోపేతం కోసం కృషి చేసి, ప్రజా సమస్యలపై పోరాడుతూ కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసి, రాహుల్ గాంధీ నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే లక్ష్యంతో పనిచేయాలని సేవాదళ్ శ్రేణులకు పిలుపునిచ్చారు.



## అక్రమంగా బోర్‌వెల్ నీటి వ్యాపారం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

కుత్బుల్లాపూర్, జూన్ 20 (వాయిస్ టుడే): దూలపల్లి గ్రామంలో బైరి శివశంకర్ తన స్థలంలో రెండు బోర్‌వెల్లు తవ్వించి తాగునీటి ప్లాంట్ ఏర్పాటు చేసి, భారీగా భూగర్భ జలాలను వెలికితీసి ట్యాంకర్ల ద్వారా వ్యాపార ప్రయోజనాల కోసం విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. స్థానికుల వివరాల ప్రకారం, 7 హెచ్‌పీ మోటార్ల సహాయంతో నిరంతరం నీటిని తీస్తూ రాత్రింబవళ్లు ట్యాంకర్ల ద్వారా సరఫరా జరుగుతోందని తెలిపారు. దీని కారణంగా ప్రాంతంలో భూగర్భ జలాల మట్టం వేగంగా పడిపోతుండటంతో పాటు పలు గృహాల బోర్‌వెల్లు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ట్యాంకర్ల రాకపోకల వల్ల రహదారులపై రద్దీ పెరిగి స్థానికులకు అసౌకర్యం కలుగుతోందని పేర్కొన్నారు. భూగర్భ జలాల అధిక వినియోగం కొనసాగితే భవిష్యత్తులో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖలు సమగ్ర విచారణ జరిపి అక్రమ బోర్‌వెల్ నీటి వినియోగంపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని, స్థానికుల తాగునీటి హక్కులను పరిరక్షించాలని స్థానికులు కోరారు.